ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
CELEBRATING 11TH YEAR ANNIVERSARY
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 102 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | గురువారం 18 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :102 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | THU 18 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# వచ్చే జనవరి నుంచి జిల్లాల్లో సీఎం చంద్రబాబు ఆకస్మిక తనిఖీలు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఇకపై జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని వెల్లడి
- మూడు నెలల్లో పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఆదేశం
- తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం
- వచ్చే త్రైమాసికానికి జీరో గ్రీవెన్సులు లక్ష్యంగా పనిచేయాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఏమాత్రం జాప్యం సహించేది లేదని, 'జీరో టాలరెన్స్' విధానంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల పనితీరును పరిశీలించేందుకు జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని ఆయన హెచ్చరించారు.కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో విశ్లేషణ చేసి, పాలనను మెరుగుపరచాలన్నారు. గ్రీవెన్సులు తక్కువగా వస్తేనే పాలన బాగున్నట్లు లెక్క అని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే త్రైమాసికానికి 'జీరో గ్రీవెన్సుల'ను లక్ష్యంగా నిర్దేశించారు.రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలను రాబోయే మూడు నెలల్లోగా పూర్తిగా శుభ్రపరిచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే జలవనరుల శాఖ వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. నీటి భద్రత గురించి మాట్లాడుతున్న తరుణంలో ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండకూడదని చంద్రబాబు తేల్చిచెప్పారు.



# పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు...

## మెడికల్ కాలేజీలపై క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

- పీపీపీ విధానంలో నిర్మించినా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని వెల్లడి
- విమర్శలకు భయపడబోమని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- రుషికొండ ప్యాలెస్‌పై రూ.500 కోట్లు వృథా చేశారని ఆరోపణ
- గత ప్రభుత్వ అనాలోచిత విధానాలతో రాష్ట్రం అప్పులపాలైందని వెల్లడి
- సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్న చంద్రబాబు

వివరాలు 2లో..





# పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ..

## టీడీపీలో చేరిన అనుచరుడు

- వందలాది కార్యకర్తలతో టీడీపీలో చేరిన చంద్రశేఖర్ రెడ్డి
- బీటెక్ రవి సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ శ్రేణులు
- ఆందోళనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు

**పెన్ పవర్ డెస్క్:**సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి వలసల బెడద కొనసాగుతోంది. తాజాగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అనుచరుడు, వైసీపీ నేత చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) తన అనుచరులతో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు.పులివెందుల నియోజక వర్గంలోని వేంపల్లిలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. వందలాది మంది వైసీపీ కార్యకర్తలతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వివరాలు 2లో..

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

- కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్
- గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం
- 'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం
- ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత




**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయి లో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయా లని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చా రు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారు లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందన లు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు

వివరాలు 2లో..

# క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది



- మహిళా క్రికెటర్ శ్రీచరణికి ఏపీ ప్రభుత్వం అండ
- శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్ అందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ నిర్ణయంపై నారా భువనేశ్వరి హర్షం
- మహిళల వన్డే ప్రపంచకప్‌లో శ్రీచరణి అద్భుత ప్రదర్శన
- ప్రతిభావంతులను గౌరవించడంలో ఏపీ ముందుంటుందని వ్యాఖ్య
- శ్రీచరణి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

వివరాలు 2లో..

# 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ

- ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్
- అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ
- అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ



**పెన్ పవర్ డెస్క్:**ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో

వివరాలు 2లో..

# ఒబెరాయ్ హోటల్‌కు రూ.3 వేల కోట్ల టీటీడీ భూమి..

## భూమన సంచలన ఆరోపణలు

- చంద్రబాబు ప్రభుత్వం స్వామివారికి తీరని ద్రోహం చేసిందన్న భూమన
- లీజు మాఫీ చేసి ప్రైవేటు సంస్థకు దోచిపెట్టారని ఆరోపణ
- ఎర్రచందనం చెట్లను మాయం చేశారని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వంపైనా, టీటీడీ ఛైర్మన్ పైనా వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తిరుపతిలో అత్యంత విలువైన రూ.3 వేల కోట్ల టీటీడీ భూమిని ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి కట్టబెట్టి, శ్రీ వేంకటేశ్వర స్వామికి తీరని ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. ఇది పరకామణి

వివరాలు 2లో..

# ఆ పథకానికి పేరు మార్చడం అంటే గాంధీని రెండోసారి చంపడమే



**పెన్ పవర్ డెస్క్:** పేరు మార్పుపై కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్షాల నిరసన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది జాతిపితను రెండోసారి హత్య చేయడమేనని ఆయన అభివర్ణించారు. యూపీఏ హయాంలో ప్రవేశపెట్టిన

వివరాలు 2లో..

- ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు
- ఇది గాంధీని మళ్లీ హత్య చేయడమేనని విమర్శ
- గాంధీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసే కుట్ర అంటూ ఫైర్
- లోక్‌సభలో కొత్త బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

# ఇథియోపియాలో 'వందేమాతరం'..

## పులకించిపోయిన ప్రధాని మోదీ..



వివరాలు 2లో..

- ఇథియోపియా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- మోదీ గౌరవార్థం విందు ఏర్పాటు చేసిన ఇథియోపియా ప్రధాని
- విందులో 'వందేమాతరం' ఆలపించిన స్థానిక గాయకులు
- సంతోషం వ్యక్తం చేస్తూ చప్పట్లతో అభినందించిన ప్రధాని
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

## ఎడిటర్ వ్యూ

### వల్లభనేని వంశీ రూపు రేఖలు మారకపోవడానికి అదే కారణమా?

గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి.

**అదే రకంగా...**

ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలిసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది.

**గన్నవరంలో వరస పర్యటనలతో...**

వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది. గన్నవరం టీడీపీలో నెలకొన్న అసంతృప్తులను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు...

రాష్ట్రంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నిర్మించే వైద్య కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని, వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వస్తున్న విమర్శలలో ఎలాంటి వాస్తవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన ఐదవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీపీపీ విధానంపై పూర్తి స్థాయి స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.“పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నా, అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే కొనసాగుతాయి. వాటి నిర్వహణ, నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. ఈ కళాశాలల్లో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స అందుతుంది. సీట్లు కూడా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సైతం అనేక ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలోనే చేపడుతోంది. రోడ్లను పీపీపీ ద్వారా నిర్మిస్తే అవి ప్రైవేటు వ్యక్తులవి అయిపోతాయా? కేవలం విమర్శల కోసం మాట్లాడితే భయపడేది లేదు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది“ అని ముఖ్యమంత్రి అన్నారు.గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలుగత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు విమర్శించారు. “రూ.500 కోట్లతో రుషికొండలో ప్యాలెస్ నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేశారు. ఆ డబ్బుతో రెండు అత్యాధునిక మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయ్యేది. ఇప్పుడు ఆ ప్యాలెస్ నిర్వహణ ప్రభుత్వానికి పెను భారంగా మారింది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితులు ఉండేవి. 13 నుంచి 14 శాతం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అనవసరపు ఖర్చులతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు“ అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆ అప్పులను రీ-షెడ్యూల్ చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు.'సూపర్ సిక్స్' సూపర్ సక్సెస్ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. “పేదలకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతోనే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను ప్రతినెలా ఒకటో తేదీనే అందిస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నా

అందరికీ లబ్ధి చేకూరుస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు రెండు విడతల్లో రూ.14 వేలు అందించాం. దీపం-2.0, స్త్రీశక్తి పథకాలతో పాటు మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశాం.

డ్వాక్రా, మెప్మా సంఘాలను అనుసంధానం చేసి మహిళలను బలోపేతం చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టి అందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాం“ అని ఆయన వివరించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా (P4 - Public, Private, People Partnership for Poverty Eradication) పనిచేయాలని, ప్రజలకు ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో వైద్యారోగ్యం అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది

మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన క్రికెటర్ శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలవడంపై సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ మంత్రి నారా లోకేశ్ తెలుగు క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్ అందించారు. దీనిపై నారా భువనేశ్వరి స్పందించారు. క్రీడల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆమె ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆమె, “రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. శ్రీచరణికి ప్రభుత్వం అందిస్తున్న ఈ గుర్తింపు, మద్దతు హర్షణీయం. ఇలాంటి ప్రోత్సాహకాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి“ అని పేర్కొన్నారు.కష్టపడి రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలవడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గొప్ప విజయాలు సాధించాలని నారా భువనేశ్వరి ఆకాంక్షించారు.

## ఇథియోపియాలో 'వందేమాతరం'..

ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో భాగంగా ఇథియోపియాలో పర్యటిస్తున్నారు. జోర్డాన్ పర్యటన ముగించుకుని ఇథియోపియా చేరుకున్న ఆయనకు అక్కడ అరుదైన, మర్చిపోలేని స్వాగతం లభించింది. 15 ఏళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటిస్తున్న భారత ప్రధానికి గౌరవ సూచకంగా ఇథియోపియా గాయకులు భారత జాతీయ గీతం 'వందేమాతరం' ఆలపించారు. ఈ అద్భుత ప్రదర్శనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్.. ప్రధాని మోదీ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక గాయకులు 'వందేమాతరం' గీతాన్ని ఎంతో శ్రావ్యంగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు.

తమ దేశానికి వచ్చిన భారత ప్రధానికి ఈ విధంగా స్వాగతం పలికారు. ఈ పరిణామంతో పులకించిపోయిన ప్రధాని మోదీ.. గాయకుల ప్రదర్శనను చప్పట్లతో అభినందించారు.భారతదేశానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో విదేశీ గడ్డపై ఈ గీతాన్ని ఆలపించడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ అరుదైన ఘట్టం ఇరు దేశాల మధ్య సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలిచింది.

## ఆ పథకానికి పేరు మార్చడం అంటే గాంధీని రెండోసారి చంపడమే

- మొదటి పేజి తరువాయి

ఈ పథకం పేరును మార్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ లైవ్లీహుడ్ మిషన్ (రూరల్)' బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన చిదంబరం... “ఇన్నాళ్లూ జవహర్‌లాల్ నెహ్రూను అప్రతిష్ఠపాలు చేసిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు మహాత్మా గాంధీని లక్ష్యంగా చేసుకుంది“ అని ఆరోపించారు. 2004 బడ్జెట్‌లో ఈ పథకాన్ని తానే ప్రకటించానని గుర్తుచేశారు. “భారతీయుల జ్ఞాపకాల నుంచి గాంధీని చెరిపేయాలని వారు ప్రయత్నిస్తున్నారు. పిల్లలకు గాంధీ గురించి తెలియకూడదు, ప్రజలు ఆయన పేరును స్మరించుకోకూడదు అన్నదే వారి ఉద్దేశం“ అని ఆయన విమర్శించారు.ఈ పథకం పేరు మార్పును కాంగ్రెస్ మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మొదట ఈ పథకానికి 'పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకం' అని పేరు పెడతారని భావించినప్పటికీ, దానికి భిన్నంగా కొత్త పేరును ప్రతిపాదించడంపై

కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర విపక్షాలు కూడా మండిపడుతున్నాయి.ఇదే సమయంలో బిల్లులకు కేవలం హిందీ పేర్లు పెట్టడంపైనా చిదంబరం స్పందించారు. వలసవాద ఛాయలను తొలగించేందుకే హిందీని వాడుతున్నామన్న ప్రభుత్వ వాదనను ఆయన తోసిపుచ్చారు. “భారత రాజ్యాంగమే ఆంగ్లంలో ఉంది. హిందీ, ఇంగ్లీష్ రెండూ అధికారిక భాషలుగా ఉంటాయని రాజ్యాంగం హామీ ఇస్తోంది“ అని ఆయన గుర్తుచేశారు.

## 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ

- మొదటి పేజి తరువాయి

నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది. బీజేపీ విధానాలు కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తున్నాయని విమర్శించింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూసేందుకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

- మొదటి పేజి తరువాయి

రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు.పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' (=+ూూ)లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి

సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ.. టీడీపీలో చేరిన అనుచరుడు

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి ముందు వేంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జరుగుతున్నప్పటికీ, జగన్ రాజకీయ కంచుకోట అయిన పులివెందులలోనే కీలక నేతలు పార్టీ వీడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామం స్థానికంగా వైసీపీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తోంది.

## ఒబెరాయ్ హోటల్‌కు రూ.3 వేల కోట్ల టీటీడీ భూమి.. భూమన సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

దొంగతనం కన్నా వంద రెట్లు పెద్దదని ఆరోపించారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వంద గదుల హోటల్ కోసం అలిపిరి రోడ్డులోని అత్యంత విలువైన భూమిని ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పర్యాటక శాఖ భూమికి బదులుగా టీటీడీ భూమిని బదిలీ చేయడమే కాకుండా, లీజును కూడా మాఫీ చేసి చంద్రబాబు ప్రైవేటు సంస్థకు దోచిపెట్టారని ఆరోపించారు. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ, అది ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్)లో కనిపించకుండా ఎందుకు దాస్తున్నారని భూమన నిలదీశారు. దీని వెనుక వేల కోట్ల అవినీతి దాగి ఉందని, చంద్రబాబు, పవన్ కలిసి ఈ భూమిని ప్రైవేటు సంస్థకు అప్పగించారని విమర్శించారు.టీటీడీ భూములను ప్రైవేటుపరం చేయడాన్ని స్వాములు, పీఠాధిపతులు, మఠాధిపతులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన కోరారు. తిరుమల భక్తులను చంద్రబాబు ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందని భూమన కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికి మాయం చేశారని ఆరోపించారు. ఈ అక్రమంపై అటవీశాఖ మంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని భూమన ప్రశ్నించారు.

## కబడ్డీ ప్లేయర్ హత్య కేసు: పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ప్రధాన నిందితుడు హతం

### మొహాలీలో కబడ్డీ ప్లేయర్ హత్య

### రెండు రోజులకే నిందితుడిని కాల్చి చంపిన పోలీసులు

### ఈ ఘటనలో ఇద్దరు పోలీసులకు గాయాలు



పంజాబ్‌లోని మొహాలీలో కబడ్డీ ఆటగాడి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోని ప్రధాన నిందితుడు హర్పీందర్ అలియాస్ మిద్దు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఎదురుకాల్పుల సమయంలో తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు మొహాలీ పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసు అధికారులు కూడా గాయపడ్డారు.రెండు రోజుల క్రితం సోమవారం సాయంత్రం, మొహాలీలోని సోహానా ప్రాంతంలో జరుగుతున్న కబడ్డీ టోర్నమెంట్‌లో 30 ఏళ్ల కన్వర్ దిగ్విజయ్ సింగ్ అలియాస్ రాణా బాలాచౌరియాను దుండగులు కాల్చి చంపారు. బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి అతనిపై విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో, రాణా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, హర్పీందర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అతడికి గతంలోనూ అనేక నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ హత్యలో పాల్గొన్న మరో ఇద్దరు షూటర్లను కూడా గుర్తించారు. అమృత్‌సర్‌కు చెందిన ఆదిత్య కపూర్ అలియాస్ మఖన్, కరణ్ పాఠక్ అలియాస్ డిఫాల్టర్ కరణ్‌గా వారిని గుర్తించి, గాలింపు చర్యలు చేపట్టారు.కబడ్డీ టోర్నమెంట్లపై తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ఓ ముఠా ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. హత్యకు గురైన రాణా... జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ జగ్గూ భగవాన్‌పురియాకు సన్నిహితుడు కావడమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు.

# గుమ్మిరేవుల పంచాయతీలో వారం రోజుల పాటు ఆధార్ సేవలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 17:**గూడెం కొత్తవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. బుధవారం నుంచి వారం రోజుల పాటు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, ఆధార్ సూపర్వైజర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆధార్ సేవలు అందిస్తారన్నారు. నూతన ఆధార్ నమోదు కోసం, అలాగే ఆధార్లో మార్పులు.. చేర్పులు అవసరమైన వారు ఆధార్ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. గుమ్మిరేవుల పంచాయతీ ప్రజలు



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ సూపర్వైజర్ ప్రసాద్ సూచించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# విశాఖలో కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు

**కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**విశాఖ నగరంలో కాలుష్య నివారణకు పటిష్ట మైన చర్యలు అమలు చేస్తున్నామని, అన్ని పర్యావరణ ప్రమాణాలు, నిబంధనలను కచ్చి తంగా పాటిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ స్పష్టం చేశారు. సచివాలయం లోని ఐదో బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్య క్షతన బుధవారం జరిగిన ఐదో కలెక్టర్ల కాన్ఫరె న్స్ తొలి రోజు సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జిల్లాకు సంబంధించిన అంశాలపై వివరంగా మాట్లాడారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ అనంతరం విశాఖలో కాలుష్య స్థాయిలు పెరిగినట్లు గణాం కాలు సూచిస్తున్నాయని రాష్ట్ర ఉన్నతాధికారు లు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రస్తావించగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించారు. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. పర్యావరణ విధానాలు, చట్టాలు, నిబం ధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో పనిచే స్తోందని తెలిపారు. కాలుష్యానికి కారణమయ్యే అంశాలను గుర్తించి, వాటి తీవ్రత తగ్గేలా ప్రణా ళికాబద్ధమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా వైద్యారోగ్య శాఖలో ఔట్‌సోర్సింగ్ వైద్యుల నియామక ప్రక్రియలో జిల్లా ఎంపిక కమిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయిలోనే ఎంపికలు చేపట్టేందుకు అనుమతి ఇస్తే, నియామకాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.

ఇక అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో అటవీ శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఎదురవుతు న్న సంక్లిష్ట సమస్యలను కూడా విశాఖపట్నం కలెక్టర్ ఇతర జిల్లాల కలెక్టర్లతో కలిసి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమస్యలకు త్వరిత పరిష్కారం లభిస్తే అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా టీడీపీ అధ్యక్షుడు పట్టాభికి గంటా అభినందనలు



**భిమిలి, పెన్ పవర్ , డిసెంబర్ 17 :**విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చోడే పట్టాభిరామ్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినం దించారు. బుధవారం ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో పట్టాభిరామ్‌ను ఆయన మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు పట్టాభిరామ్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.పార్టీని క్షేత్రస్థాయి లో మరింత బలోపేతం చేసి, రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘన విజయాన్ని అందించాలంటూ గంటా సూచించారు. అలాగే జిల్లా రాజకీయాల్లో పట్టాభిరామ్ అనుభవం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నా రు.ఇంతకు ముందు పట్టాభిరామ్ కార్పొరేట ర్‌గా, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన విశాఖ ఎం.పీ భరత్



- దక్షిణ తీర రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ వేగవంతం చేయాలని వినతి
- మంగళపాలెం, కొత్తవలసలో పాదచారి భద్రతపై కీలక ప్రతిపాదనలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భరత్ బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని మర్యాదపూర్వకంగా కలసి, ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక వసతులు, ప్రజా భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా దక్షిణ తీర రైల్వే జోన్ పనులను వేగవంతం గా ముందుకు తీసుకెళ్తున్నందుకు రైల్వే మంత్రిత్వశాఖకు భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ జోన్ ఏర్పాటుతో రాష్ట్రంలోని రైల్వే పరిపాలన మరింత బలోపేతమవుతుం దని, ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలు నెరవేరతాయ ని ఆయన పేర్కొన్నారు,అలాగే, దక్షిణ తీర రైల్వే జోన్‌కు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ త్వరిత గతిన విడుదల చేయాలని కోరారు. గెజిట్ నోటిఫికేషన్ వెలువడితే పరిపాలనా స్పష్టత, కార్యాచరణ సౌలభ్యం కలుగుతుందని, రాష్ట్రా భివృద్ధికి ఇది కీలకమని ఆయన స్పష్టం చేశారు.

శృంగవరపుకోట నియోజకవర్గంలో పాదచారి భద్రతకు సంబంధించిన సమస్యలపై కూడా ఎంపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో రైల్వే పట్టా లపై సురక్షితంగా దాటేందుకు మార్గం లేకపోవ డంతో గ్రామస్తులు, విద్యార్థులు, వృద్ధులు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. అక్కడ వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, కొత్తవలసలోని రోడ్ అండర్ బ్రిడ్జి ఏడాది పొడ వునా నీటితో నిండిపోతుండటంతో పాదచా రులకు అందుబాటులో లేకుండా మారిందని వివరించారు. దాంతో వేలాది మంది రోజువారీ ప్రయాణికులు, సుమారు 3,000 మంది విద్యా ర్థులు ప్రమాదకరంగా రైల్వే పట్టాలు దాటాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. దీనికి పరిష్కారంగా అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా ప్రత్యేక పాదచారి ర్యాంపుతో పాటు శాస్త్రీయ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ అంశాలపై తక్షణమే చర్యలు తీసుకుంటే ప్రజా భద్రత మెరుగవ డంతో పాటు రవాణా సౌలభ్యం పెరుగుతుందని భరత్ అన్నారు. ఎంపీ లేవనెత్తిన సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుం టామని కేంద్ర రైల్వే మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# నేవీ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన నిందితుడి అరెస్ట్

**నేవీ అధికారినని చెప్పుకుని నేవీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.**

**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 17**

న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 13/2016 సెక్షన్లు 419, 420 ఐపీసీ కేసులో నిందితుడిగా ఉన్న గాడి సూర్యచలపతిరావు వెంకటరమణ మూర్తి కుమారుడు గతంలో నేవీ ఆఫీసర్‌నని నటిస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని,

ఈ కేసులో ఇప్పటికే ఒకసారి అరెస్ట్ అయిన నిందితుడు బెయిల్‌పై విడుదలైన తర్వాత కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడని, ఈ నేపథ్యంలో గాజువాక 8వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నిందితుడిపై అరెస్టు వారెంట్ జారీ చేశారు.

పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖభద్ర బాక్సీ ఆదేశాల మేరకు న్యూపోర్ట్ పీఎస్ ఇన్స్పెక్టర్ టి. కామేశ్వరరావు నేతృత్వంలో సిబ్బంది కె. సింహాద్రి, ఏ. అప్పలరాజులతో కలిసి నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. అతను హైదరాబాదులో ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా కోర్టు రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.



# సింహస్వభావ సేవామూర్తి ప్రగల్లపాటి కనకరాజు 60వ జన్మదినోత్సవం





**350 యూనిట్ల రక్తదానంతో యువత మానవతా మహోత్సవం**

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**

“ప్రాణ రక్షణే పరమధర్మం” అన్న నినాదాన్ని ఆచరణలో పెట్టి చూపిన ఫార్మసీ విద్యార్థులు సమాజానికి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన ప్రగల్లపాటి కనకరాజు 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా ఔషధ విద్యార్థులు బుధవారం నిర్వహించిన భారీ రక్తదాన శిబిరం విశేష స్పందన పొందింది.

కళాశాల చైర్మన్ కనకరాజు జన్మదినం ఆయన సతీమణి, ఆదర్శ గ్రూప్ సెక్రటరీ నాగమణి ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని పుణ్య దంపతులు చేతుల మీదుగా ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు తెలిపారు. అనంతరం కాలేజ్, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ సుజిని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు మధురపూడిలోని కన్న ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ చదువుతున్న మానసిక వికలాంగుల విద్యార్థులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాలుగో సంవత్సరం బి.ఫార్మసీ విద్యార్థి సునాద్ మాట్లాడుతూ, చైర్మన్ కనకరాజు మార్గదర్శకత్వంలో ప్రతి నెల చివరి శనివారం నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవత్వ విలువలు నేర్చుకుంటున్నామని తెలిపారు.ఈ రక్తదాన శిబిరాన్ని జేఎన్‌టీయూ కాకినాడ మాజీ కులపతి జీవిఆర్ ప్రసాద్ రాజు, ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఉదయ భాస్కర్ సహా పలు విద్యాసంస్థల ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రముఖులు ప్రారంభించారని కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో

ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కోరింగా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వికాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్, పైదా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వి.జె ఫార్మసీ కాలేజ్, ఏకేఆర్‌జి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, గ్రేప్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కేజేఆర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కిట్స్ దివిలి, కిట్స్ రామచంద్రపురం తదితర కళాశాలల విద్యార్థులు పాల్గొని సుమారు 350 యూనిట్ల రక్తదానం చేశారని డైరెక్టర్ హారిక తెలిపారు.ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగల శక్తి కలిగి ఉంటుందని, ఈ కార్యక్రమం ద్వారా సుమారు 1050 మంది ప్రాణాలు రక్షించబడే అవకాశం ఉందని డైరెక్టర్ ప్రవల్లిక వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమం యువతలో సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేసిందన్నారు.ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండే కనకరాజు జన్మదినాన్ని రక్తదానంతో జరుపుకోవడం గొప్ప సందేశాన్ని ఇస్తోందని పలువురు ప్రశంసించారు.




“జన్మదినోత్సవాలు కేవలం వేడుకలు కాదు%ొ% ప్రాణాలను కాపాడే పుణ్యక్షణాలు కావాలి” అన్న భావనకు ఈ కార్యక్రమం ప్రతీకగా నిలిచింది.చివరగా చైర్మన్ ప్రగల్లపాటి కనకరాజు, సెక్రటరీ నాగమణి రక్తదాన శిబిరంలో పాల్గొన్న వివిధ కళాశాలల యాజమాన్యాలకు, ప్రిన్సిపాళ్లకు, అధ్యాపకులకు, విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ‘జనవాణి’ ప్రజా వినతుల కార్యక్రమం

**సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 41వ వార్డు జ్ఞానాపురం పోస్టాఫీస్ వీధిలో పబ్లిక్ గ్రీవెన్స్ (జనవాణి) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే, వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు త్వరతగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పరిపాలనను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు నియోజకవర్గ పరిధిలో ప్రతి వార్డు లో ‘జనవాణి’ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ ని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యలపై వినతులు అందజేస్తున్నారని అన్నారు.ప్రధానంగా పెన్షన్లు, ఇళ్ల మంజూరు, రేషన్ కార్డులకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అలాగే జోన్%–%4 కార్యా లయంలో విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయా న్ని ఏర్పాటు చేశామని, ప్రజలు తమ సమస్య లతో అక్కడికి వచ్చి సిబ్బందికి వినతులు అందజేయవచ్చని సూచించారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, సామాజిక భవనా లు, యూజీడీ వంటి మౌలిక సదుపాయాల రూపురేఖలు మార్చామని, ఇంకా మిగిలి ఉన్న కొద్ది సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జోన్ – 5 కమిషనర్ రాము, జనసేన పార్టీ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, ఏపీడీ పుణ్యవతి, ఏఎస్ఓ శ్రీహరి, ఈఈ, వివిధ విభాగాల అధికారులు, జీవీఎంసీ, సచివాలయ సిబ్బంది, సీఐ లా అండ్ ఆర్డర్ రవి, జనసేన 41వ వార్డు అధ్యక్షుడు అంథోనీ శేఖర్, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు ఐత మధుబాబు, బీజేపీ వార్డు అధ్యక్షుడు సంజీవరావు, కూటమి నేతలు, వార్డు కూటమి ఇన్‌చార్జ్ బానోజీతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో కందికొత్తల ఉత్సవాలు.

**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 17. పెన్ పవర్.** లోవ ముఠా ప్రాంతంలో కందికొత్తల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి అందులో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం బాలేస్ పంచాయితీ గాంద్ర గ్రామంలో బుధవారం నాడు కందికొత్తల పండగ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ. ఈ పండుగను ప్రతి సంవత్సరం నవంబర్ నుండి డిసెంబర్ నెలలో జరుపుకుంటామని ఈ ప్రాంతంలో ఒక్కొక్క గ్రామంలో ఒక రోజు ఉత్సవాలు జరుపుకుంటారని ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం మేం పండించే కంది పంట చేతికందే సమయంలోఈ పండగను జరుపుకుంటం ముందుగా పండిన కంది పంటను గ్రామ పెద్ద జాకరమ్మతల్లికు, ఇంటి దేవతలకు కందులతో నైవేద్యం పెట్టి తర్వాతనే పంటను ఇంటికి తీసుకొస్తామని అన్నారు. ఈ పండగ సందర్భంగా సత్రమ్మను గొడ్డలమ్మను అత్తవారింటి నుండి కన్నవారింటికి ఈ పండగ సందర్భంగా పిలుపు చేసి మొదటిరోజు డప్పుల వాయిద్యాలతో ఘనంగా ఆహ్వానించి మూడు రోజులు పాటు సంబరాలు చేసుకొని మళ్లీ తిరిగి మూడు రోజుల తర్వాత అత్తవారింటికి సాగ నింపుతామని గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పెద్దలు పాల్గొన్నారు.



## ఫార్మాసిటీ కాలనీలో శాశ్వత మంచినీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే పల్లా

**గాజువాక :పెన్ పవర్,డిసెంబర్ 17:** 15 సంవత్సరాలుగా 85 వ వార్డు ఫార్మాసిటీ కాలనీ, కొత్తపాలెం గ్రామంలో ఉన్న పైపులైన్ నీటి సమస్యను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి వార్డ్ అధ్యక్షుడు దశేంద్ర ద్వారా తీసుకొని వెళ్లిన వెంటనే ఆయన స్పందించి అధికారులకి ఆదేశాలు జారీ చేసి 5 లక్షల 90 వేల రూపాయలతో పైపులైను మంజూరు చేయడం జరిగింది. పైపులైను పనులు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుడు కర్రి దశేంద్ర అధ్యక్షతన వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి చే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అభివృద్ధి సంక్షేమం సమాన బాటలో పరుగులు పెడుతుందని, ఎన్నో ఏళ్ల నుండి ఉన్న దీర్ఘ సమస్యలను పరిష్కరిస్తుందని ప్రజలందరూ సహకరిస్తే వార్డుని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి చాలా కుంటుపడిందని పల్లా శ్రీనివాసరావు చొరవతో 85వ వార్డు వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ చాలా ఆనందంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, కోసూరి తాతారావు,విందుల రాజు, సిమ్మిటి అర్జున్, పెదపాటి శివరామకృష్ణ, కండేపల్లి శంకర్రావు, గొల్లవిల్లి సన్యాసిరావు, గొల్లవిల్లి సన్యాసిరావు, పెయ్యల నర్సింగరావు, నందమూరి ఈశ్వరరావు, పాలవలస ఈశ్వరరావు, ఏదూరి కనకాప్పారావు, అప్పలస్వామి, గొల్లివిల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


## గంగవరం దెబ్బపాలెం మత్స్యకారులకు అండగా వుంటాను-పల్లా



**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 17:** గంగవరం దెబ్బపాలెం పెద్దలతో గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గంగవరం దెబ్బ పాలానికి చెందిన మత్స్యకారుల పెద్దలతో పల్లా శ్రీనివాసరావు చర్చించి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. పల్లా శ్రీనివాసరావు మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గంగవరం పోర్టు నిమిత్తం భూములు కోల్పోయిన గంగవరం దెబ్బపాలెం మత్స్యకారులకు జీవనాభృతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సుమారు 10 కోట్ల 50 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు, ముఖ్యంగా మత్స్యకారులకు వేటకు వెళ్లి చేపలు పట్టే విధంగా నూతనంగా జెట్టి నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గంట్యాడ నుండి గంగవరం వెళ్లే ప్రధాన రహదారిని ఎనిమిది కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. గంగవరం దెబ్బపాలెం గ్రామాల్లో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న మౌలిక వసతులు, పాఠశాల గ్రౌండ్ ల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పెద్ద అమ్మవారి గుడి ప్రహరీ గోడను కట్టిస్తామని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కోవిరి హరికృష్ణ, కార్యదర్శి పోలిరాజు, రెండు గ్రామాల నాయకులు భార్గవ, దేవుడు, నల్లయ్య, పెంటయ్య, నర్సింగరావు, సోడిపల్లి దేవుడు, మాధవ, అమ్మోరు, నలుగురువులు, పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగురాళ్ల తవ్వకాల వ్యవహారంలో వైఎస్సార్ సీపీకి సంబంధం లేదు

- అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
- జీకే వీధి మండల వైఎస్సార్ సీపీ నాయకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబరు 17:** జీకే వీధి మండలం సిగనపల్లి గ్రామంలో జరిగిన రంగురాళ్ల తవ్వకాల వ్యవహారంలో ఏ ఒక్క వైఎస్సార్ సీపీ నాయకుడి ప్రమేయం లేదని జీకే వీధి మండల వైఎస్సార్ సీపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ అంశంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఎవరో గిరిజనేతర వ్యక్తి, మద్యం వ్యాపారి ప్రమేయం ఉంటే, అతడిని ఎమ్మెల్యే అనుచరుడిగా చిత్రీకరించడం సరికాదన్నారు. ఎమ్మెల్యేతో ఫోటోలు తీసుకున్నా, మాట్లాడిన ప్రతి వ్యక్తిని ఆయన అనుచరుడిగా చెప్పడం అన్యాయమన్నారు. వైఎస్సార్ సీపీలో అవినీతిపరులు, అక్రమార్కులకు ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సారధ్యంలో వైఎస్సార్ సీపీ ఎంతో బలంగా, ప్రతిష్ఠాత్మకంగా ఉందని తెలిపారు. ఈ నెల 15న జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఉద్యమ ర్యాలీ చూసి ప్రత్యర్థుల్లో వణుకు పుట్టిందన్నారు. అదే కారణంతో ఓర్వలేక ఎల్లో మీడియా ద్వారా తప్పుడు కథనాలు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఎల్లో మీడియా వాస్తవాలు తెలుసుకుని బాధ్యతాయుతంగా వార్తలు ప్రచురించాలని హితవు పలికారు. వాస్తవానికి ఈ రంగురాళ్ల వ్యవహారంలో అధికార కూటమి నాయకులు, స్పీకర్, హోంమంత్రి, డిప్యూటీ సీఎం హస్తం ఉందని రంగురాళ్ల వ్యాపారులే బహిరంగంగా పుర వీధుల్లో మాట్లాడుకుంటున్నారని తెలిపారు. బాధ్యులు ఎంతటి వారైనా సరే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులు, రంగురాళ్ల వ్యాపారుల ముఠాపై ఎలాంటి చర్యలు లేకుండా, అమాయక గిరిజన రైతులపై మాత్రం కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజలతో కలిసి సంబంధిత ఫారెస్ట్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, ముట్టడులు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇకపై మా నాయకుడు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుపై చవకబారు విమర్శలు చేస్తే పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకునేవి కాదన్నారు. మా పార్టీలో ఎవరైనా అక్రమ రంగురాళ్ల తవ్వకాలు లేదా ఇల్లీగల్ మైనింగ్‌లో పాల్పడితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ, వైఎస్సార్ సీపీపై, మా నాయకుడిపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో జీకే వీధి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు వంతల అరుణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, నాయకులు భాను, గౌతమ్ పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టి,దోమలు ప్రబలకుండా స్ప్రేయింగ్ పనులు చేపట్టిన గంకల

### ప్రజలు నుంచి పలు వినతులు స్వీకరించిన గంకల

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 17:** గ్రేటర్ విశాఖ 48వ వార్డు పరిధిలో గల కొండ వాలు ప్రాంతం శ్రీనివాస్ నగర్,,న్యూ శ్రీనివాస్ నగర్ ప్రాంతాలలో 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు బుధవారం నాడు వార్డులో గ్రామస్తులతో కలిసి ఉదయం 5గంటల నుంచే గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పర్యటన చేసారు. ఈ సందర్బంగా వార్డులో గల ఎలక్ట్రికల్,పారిశుధ్య,24ఐ7 మంచి నీటి పనులు,నూతన కాలువలు నిర్మాణంపై,సీజనల్ వ్యాధులపై పర్యటన చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని వార్డు ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ వార్డులో గల శ్రీనివాస్ నగర్,,న్యూ శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు పర్యటన చేయడం జరిగిందని, వేకువ జాము కావడంతో ప్రజలందరూ ఇండ్లలోనే ఉంటారని తెలిసి వేకుజామున 5 గంటల నుంచి గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వార్డులో పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని,వార్డులో గల శ్రీనివాస్ నగర్,న్యూ శ్రీనివాస్ నగర్ సమస్యలు తీర్చాలని,గ్రామస్తులు కోరారు,అదే విధంగా గ్రామంలో పలు చోట్ల విద్యుత్ తీగలు కిందకి వేలబడి ఉన్నాయని వాటికీ మరమ్మతులు పనులు చేయమని కోరారు. కొన్ని ప్రదేశాలలో ఎలక్ట్రికల్ పోల్స్ మార్పులు చేయాలనీ,పారిశుధ్య సమస్య పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని,మెట్లు,కాలువలు మారమ్మత్తులు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతానని అన్నారు. డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని



సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల పట్ల మహిళ కార్పొరేటర్ గా ముందుకు వచ్చి అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్,న్యూ శ్రీనివాస్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే.




**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 17. పెన్ పవర్.** మండల కేంద్రంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం నాడు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరికు పలు సమస్యలతో పై వినతపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రతి వినతిని పత్రాన్ని స్వయంగా ఆమె పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొంటూ,ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిరంతరం ఉపయోగంలో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చిన కూటమి ప్రభుత్వం.

### .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నిమ్మక గోపాల్.



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 17. పెన్ పవర్.** రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉండటం అన్యాయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నిమ్మక గోపాల్ అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో నిమ్మక గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్పులు చేసి రాష్టాన్ని సర్వనాశనం చేశారని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు విమర్శలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రోజుకి500 కోట్లు చొప్పున 18 నెలల్లో 2.66000 కోట్లు అప్పుచేసి పరిపాలన కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి నాయకులపై గోపాల్ మండి పడ్డారు. సంపద సృష్టిస్తాను అని గొప్పలు చెప్పి ఈరోజు అబద్దపు హామీలతో ప్రజలకు మోసం చేసి ఓట్లు వేయించుకొని తీరా అధికారంలోకీ వచ్చిన తరువాత రాష్టాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్ గా కూటమి ప్రభుత్వం మార్చేసిందని గోపాల్ దూయ్యాబట్టారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అప్పుచేస్తే ఎల్లో మీడియా పేపర్ లో,టివిల్లో అప్పు చేస్తే శాపం అని రాస్తారు అదే చంద్రబాబు అప్పు చేస్తే రాష్టానికి వరం అని ఎల్లో మీడియా,సొంత పేపర్ లో గొప్పగా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని గోపాల్ మండిపడ్డారు.

## ఆర్‌వీ నగర్ -- జీకే వీధి పంచాయతీలుగా విభజనకు ఆమోదం



**గూడెం కొత్త వీధి పెన్ పవర్, డిసెంబరు 17:** జీకే వీధి గ్రామపంచాయతీలో సర్పంచ్ కె. సుభద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు,పేసా సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలు సుదూర ప్రాంతాల్లో ఉండటంతో ప్రజలకు పరిపాలనా సౌలభ్యం కల్పించాలనే ఉద్దేశంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన పంచాయతీలుగా ఆర్‌వీ నగర్ మరియు జీకే వీధి గ్రామపంచాయతీలుగా విభజించాలనే ప్రతిపాదనను గ్రామసభలో చర్చకు తీసుకొచ్చారు. ఈ అంశంపై చర్చ అనంతరం గ్రామపంచాయతీ ప్రజలు ఆర్‌వీ నగర్ మరియు జీకే వీధి గ్రామపంచాయతీలుగా విభజనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ మేరకు గ్రామసభలో తీర్మానం ఆమోదించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ బాలక ృష? ఉప సర్పంచ్ రాంబాబు,వార్డు సభ్యులు వైసిపి నాయకులు అరికట్ట ఆంజనేయులు(అంజి)ఎంపీటీసీ బుజ్జి బాబు, కో ఆప్షన్ సభ్యులు దావూద్,పేసా సభ్యులు లకే రామచంద్రుడు, ఇతర పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రంగురాళ్ల తవ్వకాలపై అసత్య ఆరోపణలు తగవు

### సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబరు 17:** జీకే వీధి మండలం సిగనపల్లి గ్రామంలో జరిగిన రంగురాళ్ల తవ్వకాల వ్యవహారంలో ఏ ఒక్క వైఎస్సార్ సీపీ నాయకుడి ప్రమేయం లేదని వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి, దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి.రామక ృష? స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరో గిరిజనేతర వ్యక్తి, మద్యం వ్యాపారిని ఎమ్మెల్యే అనుచరుడిగా ప్రచారం చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేతో ఫోటోలు దిగినంత మాత్రాన అనుచరులని చెప్పడం అన్యాయమన్నారు. వైఎస్సార్ సీపీలో అవినీతి, అక్రమాలకు ఎలాంటి స్థానం లేదని తెలిపారు. రంగురాళ్ల తవ్వకాల వ్యవహారంలో అధికార కూటమి నాయకుల హస్తం ఉందని వ్యాపారులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారని ఆరోపించారు. తప్పు చేసిన అధికారులు, రంగురాళ్ల వ్యాపారులపై చర్యలు లేకుండా అమాయక గిరిజన రైతులపై కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలతో కలిసి సంబంధిత ఫారెస్ట్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, ముట్టడులు చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల హామీలను నెరవేర్చలేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలపై అక్రమ అరెస్టులు చేయడం, ఇప్పుడు అవినీతి ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.



# బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలి.

- గాంధీ పేరును తొలగించడం జాతీయ అవమానం!
- మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఉగ్ర నిరసన!



**అరకులోయ పెన్ పవర్ 17**:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, ఇది గాంధీ గారి ఆశయాలకు, దేశ ప్రజలకు చేసిన ఘోర అవమానమని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారి తీవ్రంగా ధ్వజమెత్తారు.జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు బుధవారం అరకులోయ నియోజకవర్గం, అరకు మండల కేంద్రంలోని గిరిజన మ్యూజియం సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గిరిజనులు, పేదలు, కూలీల జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి, ఆత్మగౌరవం కల్పించిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో బీజేపీ ప్రభుత్వం పేరు మార్చే కుట్రకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు.పేరు మార్పుతో ఎవరికీ లాభం లేదు%ా%

ప్రజలకే నష్టం!

ఇరవై సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ పేరుతో అమలవుతున్న పథకాన్ని మార్చడం ద్వారా ప్రజాధనాన్ని వ ృథా చేయడమేనని, ఇది దేశానికి త్యాగం చేసిన మహాత్మా గాంధీని అవమానపరిచినట్టేనని అన్నారు.దేశం కోసం పోరాటం చేయని బీజేపీ నాయకులు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ గారి పేరును తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్లమెంట్లో వెంటనే ఈ పేరు మార్పు నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని, లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు తప్పవని స్పష్టంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో

ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెల్ల గంజి సోమేశ్వరరావు, కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుపాంగిగంగాధర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడుకన్నూరి ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎం. ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు పి. చిన్నస్వామి, కిల్లో జగనాదం, పి. మాలతి, జి. జ్ఞానసుందరికాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ, వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేస్తా

- మండల సమావేశంలో కదుళ్ల శ్రీనివాసరావు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17 :-** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, అదే క్రమంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, నూతనంగా నియమింపబడిన కిసాన్ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడు కదుళ్ళ శ్రీనివాసరావు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమింపబడిన కదుళ్ళ. శ్రీనివాసరావు ను పార్టీ నాయకులు దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కమిటీ ఆయనను మండల ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బాలయ్య పడాల్, ఈశ్వరరావు, మాతే లక్ష్మణరావు, సోమలింగేశ్వరరావు, మహేష్ నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు రగ్గులు,బియ్యం పంపిణీ చేసిన దుమంతి సత్యనారాయణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం మండలం చింతలపూడి పంచాయతీ పరిధిలోని పెరికవలస గ్రామ వలస కూలీలు గూడెం కొత్త వీధి మండలంలో కాఫీ తోటలలో వలస కూలీలుగా కష్టపడి పని చేస్తున్నారు.కాఫీ తోటలో చిన్న షెడ్ ఏర్పాటు చేసి, పండ్లను వేరుచేసే పని కోసం ఆరు కుటుంబాల వారు కూలీగా చేరి పనిచేస్తున్నారు. వారి పరిస్థితి చాలా బాధాకరంగా ఉందని స్థానికులు తెలిపారు.ఈ పరిస్థితిని తెలుసుకుని, రేవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ బుధవారం వారిని కలిసి, అవసరమైన రగ్గులు మరియు బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జర్త. కన్నబాబు, కొర్ర. మధు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ




**అల్లిపురం పెన్ పవర్ డిసెంబర్ 17** చలికాలంలో నిరాశ్రయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కె ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ శ్రీ కందుల నాగరాజు అల్లిపురం భీమ్‌నగర్ ప్రాంతంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ, చలికాలంలో ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పంప్డ్ స్టోరేజ్ నిర్వాసితులతో తహసీల్దార్, జెన్కో అధికారుల సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 17**:ఆర్థిక, సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేసిన తర్వాత, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలకు ఇల్లు, స్థలం, డబ్బు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందజేస్తామని జీకే వీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు. బుధవారం, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ పరిధిలోని దుప్పులవాడ, శాండికోరి, బూసికొండ మరియు సీలేరు పంచాయతీలలో విడివిడిగా సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ అన్నాజీ రావు తెలిపారు, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆయనను ఎంపీడీవోకు నిర్వాసితుల ఇన్చార్జిగా నియమించారని, ఆదేశాల ప్రకారం సర్వే నిమిత్తం ఈ సమావేశాలు జరగిందని తెలిపారు.ఏపీ జెన్కో స్థలంలో ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నందున, అర్హులైన వ్యక్తులకు న్యాయం జరిగేలా సర్వే నిర్వహించి నివేదికను కలెక్టర్ కు అందిస్తామన్నారు. కుటుంబంలోని 18 సంవత్సరాలు దాటిన సభ్యుల వివరాలను రెవెన్యూ సిబ్బంది సర్వే చేస్తారని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పెళ్లయిన ఆడపిల్లలు అర్హులుగా కాదని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ పొందిన కుటుంబాలకూ అర్హత బట్టి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఫారెస్ట్ మరియు ఎన్విరాన్మెంట్ అనుమతులు ఇప్పటికే వచ్చాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం, మూడు గ్రామాల నిర్వాసితులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను తహసీల్దార్ అన్నాజీ రావుకు అందజేశారు.సర్పంచ్ దుర్జో, జిల్లా కాంగ్రెస్ డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్ తెలిపారు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ వలన సీలేరు ప్రజలకు నష్టం కలిగితే నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని, ప్యాకేజీ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఎస్.ఈ సివిల్ హనుమ, ఈ.ఇ భాస్కర్ రావు, ఏ.డీ.ఈ అప్పలనాయుడు, రెవెన్యూ సిబ్బంది, మూడు గ్రామాల పెద్దలు బి.ఎం రావు, ప్రభాస్ శ్రీను, స్థానిక సర్పంచి పాంగి దుర్జో, ఉప సర్పంచ్ వల్లి, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాస్, అలాగే నిర్వాసిత కుటుంబాలు పాల్గొన్నారు.

## పెదబరడ పంచాయతీ వున్న చింతలూరు గ్రామం ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలి-ఎంపీడీవోకు కూటమి నాయకుల వినతి



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17** : చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ పరిధిలో ఉన్న చింతలూరు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కూటమి నాయకులు, గిరిజన గ్రామాల ప్రజలు గళమెత్తారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మిని కలిసి 10 గ్రామాల ప్రజల ఆమోదంతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం పెదబరడ పంచాయతీ పరిధిలో ఉన్న చింతలూరును విడదీసి, పరిసర ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కొత్త పంచాయతీని ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుత పెదబరడ పంచాయతీ కేంద్రం చింతలూరు పరిసర గ్రామాలకు సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పాలన ప్రజలకు భారంగా మారిందని నాయకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ సేవలు పొందాలన్నా, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా లేదా చిన్నపాటి ధ్రువపత్రాలు కావాలన్నా గిరిజనులు 10 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వస్తోందని వివరించారు. ఇంత శ్రమకోర్చి వెళ్లినా, సకాలంలో అధికారులు అందుబాటులో లేక పనులు పూర్తికావడం లేదని, దీనివల్ల కూలి పనులు మానుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోయారు. జనాభా ప్రాతిపదికన మరియు భౌగోళిక విస్తీర్ణం పరంగా చింతలూరుకు ప్రత్యేక పంచాయతీగా ఏర్పడేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని నాయకులు గుర్తుచేశారు. చింతలూరుతో పాటు కృష్ణాపురం, వంగసార అనే మూడు రెవెన్యూ గ్రామాలను కలుపుతూ.. పెద్దగడ్డ, కోమల బంద, నక్కల మెట్ట, గున్న మామిడి, నరహరి వీధి, లోతుగడ్డ జంక్షన్, చిన్న కృష్ణాపురం వంటి 10 కుగ్రామాలకు చింతలూరును కేంద్రంగా చేయాలని ప్రతిపాదించారు. ఇలా చేయడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోకి చేరుతాయని, రెవెన్యూ సేవలు మరింత వేగవంతం అవుతాయని వారు పేర్కొన్నారు. సుమారు 1000 మంది గ్రామస్తుల సంతకాలతో కూడిన ఈ వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేస్తూ, గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చింతపల్లి పంచాయతీ అధ్యక్షుడు సుర్ల వీరేంద్ర కుమార్, పెదబరడ పంచాయతీ అధ్యక్షులు కూడ రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు గెమ్మెలి మహేష్‌తో పాటు పీసా కమిటీ ప్రతినిధులు భగత్ రాం, సురేష్, లక్ష్మణరావు, హరిబాబు, వెంకటరమణ, ఆనంద్ కుమార్ మరియు గ్రామస్తులు సతీష్, రామరాజు, దాసు, రాము, శివ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలంలో వైభవంగా శ్రీ స్వామివారి గరుడ సేవ

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**

**ఆధ్యాత్మిక శోభతో ఉట్టిపడిన సింహగిరి**

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 17** :దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా, కోట్లాది మంది భక్తుల ఆరాధనకు నిలయంగా విరాజిల్లుతున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం నందు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి గరుడ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ గరుడ సేవ భక్తులకు కన్నుల పండువగా, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవలలో భాగంగా నిర్వహించిన ఈ గరుడ సేవ సందర్భంగా ఆలయ ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామివారిని విశేష పుష్పాలంకరణలు, దివ్యాభరణాలతో సుసంపన్నంగా అలంకరించి, ఆలయ మండపంలో అధిష్టింపజేశారు. అనంతరం సేవలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం నిర్వహించి, పాంచరాత్రాగమ శాస్త్ర విధానానుసారం సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని కమనీయంగా జరిపించారు.

వేదపండితుల మంత్రోచ్చారణలు, వేదపఠనాల నడుమ ఈ దివ్య సేవ అత్యంత శ్రద్ధాభక్తులతో సాగింది. మంత్రపుష్పం, మంగళాశాసనాలు నిర్వహించిన అనంతరం స్వామివారి కృపాకటాక్షం భక్తులపై ప్రసరించింది. ఈ సందర్భంగా భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, అలాగే స్వామివారి ప్రసాదాలను ఆలయ అధికారులు భక్తిశ్రద్ధలతో అందజేశారు. గరుడ సేవను దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు సింహాచలానికి తరలివచ్చారు. స్వామివారి దర్శనంతో భక్తులు పరవశించి, తమ కుటుంబ సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సేవ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయి, ఆధ్యాత్మిక వాతావరణంతో ఉట్టిపడింది. ఈ గరుడ సేవను ఆలయ అర్చక స్వాములు, సిబ్బంది పరస్పర సమన్వయంతో అత్యంత శ్రద్ధగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టడం విశేషంగా నిలిచింది.



## 19న మారుమూల పాఠశాలల సందర్శన - పి.ఆర్.టి.యు (ఎమ్మెల్సీ)

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ డిసెంబర్ 17:** గూడెం కొత్త వీధి మండలంలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న కొన్ని పాఠశాలల విద్యార్థులకు పి.ఆర్.టి.యు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి అభ్యసన సామగ్రి (పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేసర్లు, నోట్ పుస్తకాలు) పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం పి.ఆర్.టి.యు ఎస్.రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం శుక్రవారం, 19-12-2025 న జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) గాదె శ్రీనివాసులు నాయుడు, పి.ఆర్.టి.యు రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ డి.జి. నాథ్ హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మరియు ఇతర సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని అల్లూరి జిల్లా అధ్యక్షులు యు.వి. గిరి, ప్రధాన కార్యదర్శి ఎస్. అప్పలరాజు కోరారు.

## పరీక్షలు తప్పిన విద్యార్థులకు అవకాశం

- ఆంధ్ర యూనివర్సిటీ స్పెషల్ డ్రైవ్
- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17 :-** ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో 2010 నుండి 2025 సంవత్సరాల మధ్యలో పరీక్షలు తప్పిన విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. సెమిస్టర్ మరియు నాన్ సెమిస్టర్ విధానాల్లో చదువుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. డిసెంబర్ 25, 2025 లోపల పరీక్ష ఫీజులు చెల్లించాల్సిందిగా యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి తెలిపారు. దీర్ఘకాలంగా పరీక్షలు రాయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఇది మంచి అవకాశమని ఆమె పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు గడువు లోపల ఫీజులు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు విధానం తదితర సమాచారం కోసం 8500466280, 9493801827 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వైసిపి నాయకుడు ప్రసంగి వాసు జన్మదిన వేడుక



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 17:**జివియంసి 13వ వార్డు వైసిపి నాయకులు, వార్డు బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు ప్రసంగి వాసు, జన్మదిన క్రమాన్ని ఆరిలోవ జెఎన్ఎన్యుఆర్ఎమ్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పండ్లు వారి చేతుల మీద అందజేశారు. సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు అభిమానులు కాలనీవాసుల మధ్య జన్మదిన వేడుక నిర్వహించడం అభినందించదగ్గ విషయమని, ఆయనను అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.సందర్భంగా . జిల్లా అధికార ప్రతినిధి,పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గారావు.జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్, వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్, నియోజకవర్గ పరిశీలకు శ్రీనివాస్ పాత్రో,సత్తి మందారెడ్డి, జగదీష్,బేగం బేతా దుర్గారావు,12 వ వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్, చొల్లంగి నాగేశ్వరరావు,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి వనము వరలక్ష్మి,నక్కా కొండమ్మ, విమల, బంగారాజు, సురేష్, భాగ్యరాజ్, శ్రీనివాస్, కనకరాజు,శ్రీను,భాస్కర్, పైడిపినాయుడు పోలరావు నాయకులు,మహిళలు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో గణబాబు, పట్టాభిరామ్ భేటీ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 17 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గోపాలపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబును విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు చోడ వెంకట పట్టాభిరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పట్టాభిరామ్కి గణబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో పట్టాభిరామ్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్తో పాటు కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ భేటీ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.

# శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి లక్ష రూపాయల విరాళం

* భక్తిశ్రద్ధలతో విరాళం సమర్పించిన విశాఖపట్నం భక్తురాలు



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**
శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో అమలులో ఉన్న శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి మరో ఉదార విరాళం అందింది. బుధవారం విశాఖపట్నం సుజాత నగర్‌కు చెందిన భక్తురాలు రంగా మహాలక్ష్మి కుమారి స్వామివారిపై ఉన్న అచంచల భక్తితో ఈ పథకానికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని సమర్పించారు. భక్తురాలు తన విరాళాన్ని ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో ఉన్న డొనేషన్ కౌంటర్ ద్వారా నగదు రూపంలో అందజేసి, రశీదు సంఖ్య 31390ను పొందారు. ఈ విరాళానికి సంబంధించి బాండ్ నంబరు 1815ను ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వర్రావు దాతకు స్వయంగా అందజేశారు.
విరాళం సమర్పించిన అనంతరం భక్తురాలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. తదనంతరం ఆలయ మంటపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అధికారులు దాతను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందజేయబడుతున్న సంగతి తెలిసిందే. ఈ పథకానికి భక్తులు అందజేస్తున్న విరాళాలు, స్వామివారి సేవలో భాగంగా నిలిచి, అన్నదాన మహత్తును మరింత విస్తృతం చేస్తున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.

## సింహాచలంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

* రెండో రోజు 'వైయత్తు వాళ్వీర్గాళ్' తిరుప్పావై పాశుర సేవ



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**
కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధిగాంచిన, కోటి పుణ్యఫలాలను ప్రసాదించే శ్రీ సింహాచల శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మార్గశిర మాస పుణ్యకాలాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నాయి. ధనుర్మాస వ్రతంలో భాగంగా రెండో రోజైన నేడు తెల్లవారుజామున నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, వేద పారాయణాలు ఘనంగా నిర్వహించారు. చలికాలపు చలిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.
తిరుప్పావై సేవ – రెండో పాశుర విశిష్టత..
ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే తిరుప్పావై సేవలో భాగంగా, నేడు గోదాదేవి (ఆండాళ్) రచించిన తిరుప్పావైలోని రెండవ పాశురం వైయత్తు వాళ్వీర్గాళ్ నాముమ్ నమ్ పావైక్కును వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారికి నివేదించారు. ఈ పాశురం ద్వారా ఆండాళ్ తల్లి భగవంతుని అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులు తమ జీవితంలో అవలంబించాల్సిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను స్పష్టంగా వివరించారు.
పాశురంలో నిక్షిప్తమైన జీవన సందేశం..
ఈ రెండవ పాశురంలో భక్తులకు గోదాదేవి ఇచ్చిన ముఖ్య ఉపదేశాలు ఇవి భగవంతుని సేవ చేసే సమయంలో మనసును పూర్తిగా నిర్మలంగా ఉంచుకోవాలి. ఇంద్రియ సుఖాలకు దూరంగా ఉండేందుకు నెయ్యి, పాలు వంటి భోగపదార్థాలను త్యజించి, శరీరానికి అవసరమైనంత మాత్రమే మితాహారాన్ని స్వీకరించాలి. పరనింద, అపవాదాలను విరమించి, సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలి. తమ శక్తి కొలది దానధర్మాలు చేస్తూ, లోక కల్యాణానికి తోడ్పడాలి. ఈ ఉపదేశాలు కేవలం వ్రతకాలానికే కాక, జీవితాంతం ఆచరించదగిన సూత్రాలని పండితులు వివరించారు.
వైకుంఠాన్ని తలపించిన సింహగిరి..
సింహాద్రి అప్పన్న కొలువైన గిరిశిఖరంపై తెల్లవారుజామున నెలకొన్న చలిలో, భక్తులు గోదాదేవి పాశుర పారాయణాన్ని శ్రద్ధగా ఆలకిస్తూ భక్తి పరవశులయ్యారు. ఆలయ ప్రాంగణమంతా మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో మారుమోగి, భక్తులకు సాక్షాత్తు వైకుంఠాన్ని దర్శించిన అనుభూతిని కలిగించింది. స్వామివారి దర్శనంతో పాటు తిరుప్పావై సేవలో పాల్గొనడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని పలువురు భక్తులు తెలిపారు.
భక్తులకు అర్చకుల ఆశీర్వచనం..
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ గోదాదేవి చూపిన భక్తి మార్గంలో నడుస్తూ, అప్పన్న స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విరాజిల్లాలని" ఆకాంక్షించారు. ధనుర్మాసం అంతా ప్రతిరోజూ తిరుప్పావై పాశుర సేవ, ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.

# బాలీవుడ్ 'హీ మాన్' ధర్మేంద్రకు ఘనంగా నివాళులు

**శోభన్ బాబు సేవా సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం**




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 17 :** బాలీవుడ్ తొలి యాక్షన్ హీరోగా, 'హీ మాన్'గా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ నటుడు ధర్మేంద్ర భారతీయ చిత్ర పరిశ్రమకు చేసిన సేవలు అపూర్వమని శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంలో శోభన్ బాబు సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్మేంద్రకు గౌరవార్థంగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ధర్మేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నందవరపు సోములు మాట్లాడుతూ, ఆరు దశాబ్దాలకు పైగా సాగిన సినీ ప్రయాణంలో ధర్మేంద్ర 300కు పైగా చిత్రాల్లో నటించి బాలీవుడ్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. కండలు తిరిగిన శరీర సౌష్టవం, సహజ నటన, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ధర్మేంద్ర, డూప్ లేకుండా పోరాట సన్నివేశాల్లో నటించడం ద్వారా 'యాక్షన్ కింగ్'గా పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. యాక్షన్ చిత్రాల ద్వారా ఆయనకు 'హీ మాన్' అనే ట్యాగ్ దక్కిందని గుర్తు చేశారు.
సినీ ప్రస్థానం – స్టార్‌డమ్ వరకు..
సంఘం గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ, 1960లో దిల్ భీ తేరా హమ్ భీ తేరా చిత్రం ద్వారా ధర్మేంద్ర సినీ రంగ ప్రవేశం చేశారని తెలిపారు. బాయ్ ఫ్రెండ్, బందిని, అనుపమ వంటి చిత్రాల్లో నటుడిగా తన ప్రతిభను చాటుకున్న ధర్మేంద్ర, ఆ తర్వాత షోలే, ధర్మవీర్, చుప్కే చుప్కే, మేరా గావ్ మేరా దేశ్, డ్రీమ్ గర్ల్ వంటి సూపర్ హిట్ చిత్రాలతో బాలీవుడ్ బాక్సాఫీస్‌ను ఏలారని అన్నారు. 1966లో వచ్చిన ఫూల్ ఔర్ పత్తర్ చిత్రం ఆయనకు స్టార్ ఇమేజ్‌ను తెచ్చిపెట్టగా, 1971లో విడుదలైన మేరా గావ్ మేరా దేశ్ ధర్మేంద్రను యాక్షన్ హీరోగా స్థిరపరిచిందని వివరించారు. రొమాంటిక్ హీరోగానూ, యాక్షన్ హీరోగానూ సమానంగా విజయాలు సాధించిన అరుదైన నటుడు ధర్మేంద్ర అని కొనియాడారు. షోలే చిత్రానికి అప్పట్లోనే అత్యధిక పారితోషకం అందుకున్న నటుడిగా ఆయన రికార్డు సృష్టించారని తెలిపారు.
అవార్డులు– గౌరవాలు..
ప్రధాన కార్యదర్శి గోరకల రామదాసు మాట్లాడుతూ, కళామతల్లికి చేసిన విశేష సేవలకు గాను ధర్మేంద్రకు 2012లో కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రదానం చేసిందని గుర్తు చేశారు. అలాగే 1997లో ఫిలింఫేర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, గాయల్ చిత్రానికి నిర్మాతగా జాతీయ అవార్డు, పలు సంస్థల నుంచి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు ఆయనను వరించాయని తెలిపారు. ఒక దశలో ప్రపంచంలోని అందగాళ్లలో ఒకరిగా గుర్తింపు పొందడం కూడా ఆయన ఖ్యాతికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరపల్లి బంగార్రాజు, మిద్దె అప్పారావు, ఎల్లపు రమణారావు, గోరంట్ల సింహాచలం, ఎం.ఎన్.వి. శ్రీనివాస్, ఎన్.వి. నరసింహ, బి. చలపతిరావు, బల్లంకి వెంకట్రావు, ఏ. విశ్వేశ్వరరావు, కె. నాగలక్ష్మి, ఎం. విమల, వి. ఆషారాయలు, నార పిన్ని వరలక్ష్మి, కే. కృష్ణవేణి, ప్రమీల రాణి, వానపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొని ధర్మేంద్ర సినీ సేవలను స్మరించుకున్నారు.

# సింహగిరిపై నిత్య వైభోగం



అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 17 :**
ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రాలకే శిరోమణిగా విరాజిల్లుతున్న సింహాచల గిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవోపేతంగా, ఆధ్యాత్మిక శోభతో కన్నుల పండువగా జరిగింది. స్వామివారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో సింహగిరికి తరలివచ్చారు. దేవస్థానం ఆర్జిత సేవల్లో అత్యంత ప్రముఖమైన ఈ నిత్య కల్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు సకల వైష్ణవ ఆచారాలను అనుసరిస్తూ, పాంచరాత్రాగమ శాస్త్రోక్త విధానంలో ఘనంగా నిర్వహించారు. కల్యాణ మండపం వేద మంత్రోచ్చారణలతో మార్మోగుతుండగా, ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామివారిని వారి ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో సహా దివ్యంగా అధిష్ఠింపజేశారు. కార్యక్రమానికి అంకురార్పణతో శ్రీకారం చుట్టి, భక్తుల గోత్ర నామాలతో అర్చక స్వాములు పవిత్ర సంకల్పం చేశారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం వంటి శుభకార్యక్రమాలతో కల్యాణ మహోత్సవానికి శుభారంభం పలికారు. శుభప్రదమైన ఘట్టంలో భాగంగా స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి వైదిక విధులు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ జీలకర్ర, బెల్లం (మధుపర్కం) స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ఉంచి, వేద మంత్రోచ్చారణల మధ్య మాంగళ్య ధారణ కార్యక్రమాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ దివ్య దృశ్యం భక్తులను పరవశింపజేసింది.
లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ తలంబ్రాల ప్రక్రియను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల దివ్య మూర్తుల నుంచి తలంబ్రాలు స్వీకరించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనందంతో పులకించిపోయారు. కల్యాణ మహోత్సవం అనంతరం స్వామివారికి మంత్రపుష్పం సమర్పించి, సర్వ శుభాలను కోరుతూ మంగళాశాసనాలు పలికారు. ఈ నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి అనుగ్రహ సూచకంగా శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు అంతరాలయ దర్శనం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం కార్య నిర్వహణాధికారిణి మాట్లాడుతూ, నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు శ్రీ స్వామివారి కృపతో సకల ఐశ్వర్యాలు, సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు పొంది, సంతోషమయమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. భక్తులు ఇలాంటి నిత్య సేవలను వినియోగించుకుని స్వామివారి అనుగ్రహానికి పాత్రులవ్వాలని కోరారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై కాంగ్రెస్ పార్టీ నిరసన

* ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వ్యతిరేకిస్తాం



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 17:**–చింతపల్లిలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిరసనకార్యక్రమం చేపట్టినారు భారత ప్రభుత్వం నడిపిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి పేరు మారుస్తామన్న బీజేపీ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడం తీవ్రంగా ఖండించదగినది. ఇది నేరుగా గ్రామీణ గ్రామ ప్రజల హక్కుల మీద దాడి మరియు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన చారిత్రక పథకాన్ని ఖాతాలో పెట్టే చీకటి యత్నం.
ఎంఎన్ఆర్ఈజిఏ చట్టం 2005లో యూపీఏ ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టబడింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 100 రోజులు గ్యారంటీ పని హామీ ఇవ్వబడుతుంది. ఇది కోట్లాది పేద కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చిన పథకం. దీనికి "మహాత్మాగాంధీ" పేరు జోడించడం, దాని ప్రధాన ఉద్దేశాన్ని ప్రతిబింబించడమే కాక, భారతదేశ గ్రామీణ జీవన విధానానికి గౌరవం ఇవ్వడమే. ఈ చట్టానికి పేరు మార్చాలని బీజేపీ ప్రభుత్వం భావించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, గ్రామీణ పేదలఅభిప్రాయాలను అణిచివేయడమే. కాంగ్రెస్ పార్టీ బీజేపీ ఈకుట్రను తీవ్రంగా ఖండిస్తున్నది. గ్రామీణ పేదల హక్కులను, మహాత్మాగాంధీ ఆశయాలను పరిరక్షించేందుకు ఈ తప్పుడు నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. ఈ కార్యక్రమంలో రీమల నవభారత్ కాంగ్రెస్ పార్టీ %ూ% సెల్ చైర్మన్,శతక బుల్లిబాబు కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు కంకిపాటి బాబులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సాగిన వీరన్నపడాల్ జిల్లా ఉప అధ్యక్షులు లకే రమణ జిల్లా సెక్రటరీ చింతపల్లి మండల అధ్యక్షుడు గెమ్మెలి రామచందర్, పాడేరు మండల అధ్యక్షుడు బాబురావు,జి మాడుగుల మండల అధ్యక్షుడు చిన్నచారి ఉల్లి వెంకట రమణ జిల్లా సెక్రటరీ యువ నాయకుల నాగేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## దాడి అప్పారావునగర్‌లో పెరుగుతున్న వలస కుక్కల సమస్య

* ప్రజా భద్రతకు ముప్పుగా మారిన పరిస్థితి

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబరు 17 :** విశాఖపట్నం నగరంలోని 89వ వార్డు, దాడి అప్పారావునగర్, కొత్తపాలెం, గోపాలపట్నం ప్రాంతాల్లో వలస కుక్కల సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది. ఈ సమస్యపై దాడి అప్పారావు నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ నెం. 614/2020) ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, కాలనీలో వలస కుక్కలు గుంపులుగా తిరుగుతూ పిల్లలు, వృద్ధులు, పాదచారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ముఖ్యంగా ఉదయం మరియు రాత్రి వేళల్లో ఈ కుక్కల వల్ల ప్రజలు బయటకు రావడానికి భయపడే పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.
ఈ సమస్య కారణంగా ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడిందని, అలాగే రోడ్లపై స్వేచ్ఛగా నడవలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని తెలిపారు.



ఈ నేపథ్యంలో 89వ వార్డు కార్పొరేటర్‌కు వెల్ఫేర్ అసోసియేషన్ వ్రాతపూర్వకంగా దరఖాస్తు అందజేసి, వలస కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కుక్కలను పట్టుకొని స్టెరిలైజేషన్ చేయడం, పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు చేపట్టాలని కోరింది. కాలనీలో నివసించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా జీవించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యపై తక్షణమే స్పందించకపోతే ప్రజా ఆందోళన మరింత పెరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# మత్స్యకార యువతలో క్రీడాస్ఫూర్తి

* తీర భద్రతపై అవగాహనకు క్రికెట్ టోర్నమెంట్
* విశాఖలో మూడు రోజుల పాటు ఫిషర్‌మెన్ యూత్ క్రికెట్ టోర్నీ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ డిసెంబర్ 17 :**మత్స్యకార యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సమాజ ఐక్యతను పెంపొందించడంతో పాటు తీర భద్రతపై అవగాహన కల్పించాలనే లక్ష్యం తో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో భారీ క్రికెట్ టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 17 నుంచి 20, 2025 వరకు మూడు రోజుల పాటు కైలాసగిరి ఏఆర్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ ఫిషర్ మెన్ కమ్యూనిటీ యూత్ క్రికెట్ టోర్నమెంట్లో విశాఖ తీర ప్రాంతాల నుంచి వచ్చిన అనేక జట్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి మాట్లాడుతు మ త్స్యకార యువతను మాదక ద్రవ్యాలు, అసాం ఘిక కార్యకలాపాల నుంచి దూరం చేసి క్రీడల వైపు ప్రోత్సహించడం, యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమన్నారు. తీర ప్రాంతాల్లో భద్రత, చట్టపాలనపై అవగాహన పెంచుతూ కోస్టల్ సెక్యూరిటీ పోలీసుల పాత్రను యువతకు చేరువ చేయడానికీ ఈ కార్యక్రమం దోహదపడు తుందని తెలిపారు. మత్స్యకారులు పోలీస్ శాఖ మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సముద్ర భద్రత, అక్రమ కా ర్యకలాపాల నివారణలో స్థానికుల భాగస్వా మ్యం పెరగనుందని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో విజేత జట్లతో పాటు ఉత్తమ ప్రదర్శన కనబరిచి న ఆటగాళ్లకు ప్రత్యేక బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, విశాఖ పోర్ట్ అథారిటీ సెక్రటరీ ఇన్‌చార్జి బి. సాంబ మూర్తి పాల్గొన్నారు. అలాగే అడిషనల్ సూపరింటెండెం ట్ ఆఫ్ పోలీస్ జి.బి.ఆర్. మధుసూదన్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బాలి రెడ్డి, పోర్ట్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రమేష్, ఋషికొండ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాస రావు, నార్త్ కోస్టల్ పోలీ స్ అధికారులు హాజరయ్యారు.
ఈ క్రీడా వేడుకకు విస్తృత ప్రచారం కల్పించి మత్స్యకార యువతలో మరింత ఉత్సాహం, భాగస్వామ్యం పెరిగేలా సహకరించాలని నిర్వాహకులు మీడియా ప్రతినిధులను కోరారు.



# ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి - విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సరికొత్త రికార్డు

* పునరుజ్జీవన దిశగా దూసుకుపోతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ - అపోహలు వీడి వాస్తవాలు చూడాలి
* టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా



**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 17** రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆర్ ఐ ఎన్ ఎల్ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి సాధించడం విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించిన ఘన విజయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. డిసెంబర్ 14, 2025న ఈ ఘనత సాధించడం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ తన రోజువారీ స్థాపిత సామర్థ్యాన్ని 100 శాతం మించి ఉత్పత్తి చేయగలిగిన కీలక మైలురాయిని అధిగమించిందన్నారు.

డిసెంబర్ 2025 నెలలో రోజుకు సగటున సుమారు 19,450 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి నమోదు కావడం, అంటే దాదాపు 92 శాతం పూర్తి సామర్థ్యానికి చేరుకోవడం ఆర్‌ఐఎన్‌ఎల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ స్థిరత్వానికి స్పష్టమైన నిదర్శనమని పల్లా తెలిపారు. ముడి పదార్థాల సరఫరా మెరుగుదల, ఉత్పత్తి క్రమశిక్షణ, సమర్థవంతమైన నిర్వహణ వల్లే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు.

స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. 1998లో విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణ నుంచి తప్పించేందుకు తెలుగుదేశం పార్టీ చేసిన కృషి చరిత్రలో నిలిచిందని, 2025లో కూడా ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కూటమి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో వెయ్యికి పైగా కాంట్రాక్టులు ఉండేవని, ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా వ్యవస్థను సరళీకృతం చేశామని వివరించారు. దీనిని ప్రైవేటీకరణగా చిత్రీకరించడం పూర్తిగా తప్పుడు ప్రచారం మాత్రమేనని ఖండించారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు కలిపి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు సమకూర్చి ప్లాంట్‌కు ఆర్థిక ఊపిరి అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా స్పష్టమైన భరోసా కల్పించామని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాని ఉన్న సమయంలో విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు రూ.1,350 కోట్లు సమకూర్చి కాపాడిన చరిత్రను గుర్తు చేస్తూ, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు , ఎంపీ శ్రీ భరత్ , ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం సహకారంతోనే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు.

హాట్ మెటల్‌ను పారవేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని పల్లా ఘాటుగా ఖండించారు. పారవేస్తున్నది హాట్ మెటల్ కాదు.. స్లాగ్ మాత్రమే అని, హాట్ మెటల్ నుంచి వేరుచేసి స్లాగ్‌ను తొలగించడం ఉత్పత్తి ప్రక్రియలో సహజంగా జరిగే నిరంతర చర్య అని స్పష్టం చేశారు. నిజంగా హాట్ మెటల్‌ను పారవేస్తే, ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల రికార్డు ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందో చెప్పాలని ప్రశ్నించారు.

జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే ప్లాంట్‌పై రూ.38 వేల కోట్ల అప్పుల భారం మోపారని ఆరోపించారు. ఉత్పత్తి లేకుండానే కూర్చోబెట్టి జీతాలు ఇవ్వడం, ఎక్కడికక్కడ అప్పులు చేసి సంస్థను నిర్వీర్యం చేయడం ద్వారా విశాఖ ఉక్కు ప్లాంట్‌ను సంక్షోభంలోకి నెట్టిన బాధ్యత ఎవరిదో ప్రజలు ఆలోచించాలని అన్నారు. దేశంలో ఎక్కడైనా రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లకు నిధులు ఇవ్వని పరిస్థితుల్లో, కూటమి ప్రభుత్వం రూ.2,600 కోట్లు ఇవ్వడం చారిత్రక నిర్ణయమని స్పష్టం చేశారు.

వైఎస్సార్సీపి నాయకులు, కొన్ని యూనియన్లు వాస్తవ పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకోకుండా తప్పుడు ప్రచారాలు, అపోహలు సృష్టిస్తూ అనవసర వివాదాలకు తెరలేపుతున్నాయని విమర్శించారు. ప్రత్యక్షంగా ప్రైవేటీకరణకు మద్దతు ఇవ్వకపోయినా, సంస్థను సక్రమంగా నడవనీయకుండా గత వైఎస్సార్సీపి శైలి విధానాల వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. దీని వల్ల గోస్ట్ ఉద్యోగులు, వేతనాల అసమానతలు వంటి పాత సమస్యలు మళ్లీ తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

యూనియన్లు రాజకీయ ఆజెండాలతో సమ్మెలు, రచ్చలు చేస్తే అదే ప్రైవేటీకరణకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని స్పష్టం చేశారు. పాలనా దిశలో సహకారం ఉంటేనే ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగి, ఉద్యోగాలు కాపాడబడతాయని, రివైవల్ నిధులు సమర్థవంతంగా వినియోగించబడతాయని తెలిపారు.

స్టీల్ ప్లాంట్ నడిస్తేనే ఉద్యోగాలు వస్తాయి.. ఈ మౌలిక సత్యాన్ని మరిచి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?

ప్రైవేటీకరణ అంటున్నారు.. అయితే కొనడానికి ముందుకొచ్చే ప్రైవేట్ కంపెనీ ఏదో చెప్పగలరా అని పల్లా శ్రీనివాసరావు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేయాల్సినదంతా చేసిందని, ఇకనైనా యూనియన్ నాయకులు, వర్కర్లు, నిర్వాసితులు నిజానిజాలు తెలుసుకుని మేనేజ్‌మెంట్‌కు సహకరిస్తేనే విశాఖ ఉక్కు ప్లాంట్ భవిష్యత్తు భద్రమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## యువత క్రీడలపై ఆసక్తి కనబరచాలి. ఎంపీపీ దుర్గారావు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 17:.** యువత విద్యతోపాటు క్రీడల పై సైతం ఆసక్తి కనపరచాలని దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కేవీకే దుర్గారావు అన్నారు. సంసద్ మహోత్సవ క్రీడా పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ కేవీకే దుర్గారావు, జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డి గర్ల సువర్ణరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నాగార్జున రావు లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసము కలిగించడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సువర్ణ రాజు మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన ఎంతోమంది ప్రస్తుతం ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారని అటువంటి వారిని విద్యార్థుల ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో భాగంగా పరుగు,ఖో,ఖో, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి కెఆర్ఎస్ వివి అప్పారావు, పి రవీంద్ర, బుజ్జి బాబు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయ నిర్మాణానికి అందరి సహకారం అవసరం



**పద్మనాభం, పెన్ పవర్, డిసెంబర్ 17** :మండల కేంద్రమైన పద్మనాభం జంక్షన్‌లోని మండల కాంప్లెక్స్ ప్రాంగణానికి ఆనుకొని నిర్మిం చనున్న మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి నాయకులు, కార్యకర్తలు అందరూ సహకరించాలని మండల పార్టీ అధ్యక్షులు కోరా డ రమణ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా పరిషత్ అతిథి గృహంలో నిర్వహించిన మండ ల తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 1వ తేదీ నాటికి భవనం స్లాబు పనులు పూర్తి చేయాలన్న లక్ష్యం తో ముందుకు సాగుతున్నామని, ఇందుకోసం అవసరమైన నిధుల సమీకరణకు అందరి సహకారం అవసరమని తెలిపారు.

ఉపాధి హామీ పథకానికి ప్రభుత్వం అనుమతి

మండలంలో ఉపాధి హామీ పథకం కింద కొన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అను మతి ఇచ్చిందని ఆయన తెలిపారు.గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి దరఖాస్తు చేస్తే, వాటిని స్థానిక శాసనసభ్యులకు పంపిస్తామని, మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

## వైస్ ఛాన్సలర్ ను కలిసిన బోదనేతర ఉద్యోగ సంఘం నాయకులు, సిబ్బంది.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 17.**
వెంకటరామన్నగూడెంలోని డా. వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం ఇన్ చార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన కట్టుపల్లి ధనుంజయ రావు గారిని ఆయన కార్యాలయంలో వర్సిటీ లో ఏకగ్రీవంగా ఎన్నికోబడిన బోదనేతర ఉద్యోగ సంఘం నాయకులు ప్రెసిడెంట్ ఎమ్. చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ %వా%. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ ఎస్. శివ శంకర్, కోశాధికారి ఏ.నిరీక్షణ రాజ్, ఇ.రామ చంద్ర రెడ్డి, ఈ. హనుమంతు, కె వీ కె స్టాఫ్, అవుట్సోర్సింగ్ స్టాఫ్, టైమ్ స్కేలు వర్కర్స్ మరియు తదితరులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి వీసీ గారికి ఘన స్వాగతం పలికారు. ధనుంజయ రావు మాట్లాడుతూ ఆయనకి ఎంతో సంతోషంగా ఉంది అని మరియు తన పట్ల మరింత బాధ్యత పెరిగినట్టు వివరించారు. అందరూ అంకిత భావం తో పని చేస్తు ఉద్యాన వన యూనివర్సిటీని ప్రగతి పథంలో తీసుకువెళ్లిలి అన్నారు.

## డైమండ్స్ లయన్స్ పూర్వ అధ్యక్షులుకు సన్మానం.



* డైమండ్స్ సేవలు స్ఫూర్తి దాయకం.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ డిసెంబర్ 17.**తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తి దాయకం అని ఈసమాజానికి లయన్స్ క్లబ్స్ అందిస్తున్న సేవలు అభినందనీయం అని
రీజియన్ చైర్ పర్సన్ లయన్ సుంకర శ్రీనివాస్ అన్నారు.
డైమండ్స్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ కాళ్ళ గోపి కృష్ణ అధ్యక్షతన వశిష్ఠ ఎంటర్ ప్రైజెస్ కార్యాలయం
వద్ద డైమండ్స్ లయన్స్ క్లబ్ సమావేశం పాస్ట్ ప్రసిడెంట్స్ హానరింగ్ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలనుండి డైమండ్స్ లయన్స్ క్లబ్ జిల్లా లో అత్యన్నత సేవలు అందిస్తూ బెస్ట్ క్లబ్ గా ఉందని అందుకు కారకులైన టీం వర్క్ చేస్తున్న సభ్యులుకు అభినందనలు తెలిపారు
పున: ప్రారంభం చేసిన క్లబ్ ప్రసిడెంట్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు తో పాటు పూర్వపు అధ్యక్షులు లయన్ కోనా హనుమాన్ బాబు.లయన్ కొప్పిశెట్టి రమణయ్య లయన్ ఇంద్రవాణి లియో లయన్ మాధురి మండే లను శాలువలతో సన్మానించి లయన్ కాళ్ళ కార్తీక్ ధర్మతేజ, కాళ్ళ గోపి కృష్ణ అందించిన జ్ఞాపికలు లయన్ సాయిరాం అందించిన పెన్ సెట్ లను పూర్వపు అధ్యక్షులు కు అందచేసారు. వైస్ ప్రసిడెంట్ కాళ్ళ గోపి కృష్ణ మాట్లాడుతూ డైమండ్స్ లయన్స్ కు ఇంతంటి పేరు ప్రఖ్యతలు తెచ్చిన పూర్వపు అధ్యక్షులు అందరిని గౌరవించాలని 316జి జిల్లా గవర్నర్ లయన్ ఎన్ వివియస్ పాపా రావు నాయుడు పిలుపు మేరకు అంతర్జాతీయ గైడ్ లైన్స్ ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు..ఈకార్యక్రమం లో పాస్ట్ ప్రసిడెంట్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ సమిష్టి కృషి మానవత్వం తో సమాజానికి అవసరం ఐన సేవలు అందిచామని రాబోయే కాలం లో ఇదే స్ఫూర్తి తో అందరూ సమిష్టి గా సేవలు అందించాలని యువత జాతీయతా భావం తో సమాజ సేవలో ముందుండాలి అని అన్నారు తొలుత లయన్స్ క్లబ్స్ వ్య వస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ చిత్ర పాఠానికి పులామాలలు వేసి నివాళులు అర్పించారు. డైమండ్స్ సభ్యులు లయన్ చెన్నారెడ్డి సతీష్.జొన్నల సతీష్ కుమార్, ఆకుల సతీష్ నాయుడు,తమ్మా బత్తుల సత్యనారాయణ మానే బలరామకృష్ణ వరప్రసాద్ కొత్త సుభద్ర యర్రా ఆంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. వడ్డీరఘురాం నాయుడు

**దివ్యాంగుల జిల్లా స్థాయి సదస్సు 10000 ఆర్థిక సాయం.**



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 17.**దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వడ్డీ రఘురాం నాయుడు అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెంలోని వడ్డీ నివాసంలో జిల్లాస్థాయి దివ్యంగా నాయకులు వడ్డీ రఘు రామ్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఈ నెల 20వ తేదీన తాడేపల్లిగూడెం దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగు జిల్లా స్థాయి సదస్సు కు ముఖ్య అధితిగా రాష్ట్ర వైసీపీ పార్టీ ఆక్వా కల్చర్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురామ్ నాయుడును ఆహ్వానించారు వారి ఆహ్వానం మేరకు వడ్డీ సానుకూలంగా స్పందించారు సంఘ జిల్లా నాయకులు.
వారి సమస్యలు విని వాటి పరిస్కారం కొరకు తాను తప్పక కృషిచేస్తానని హామి ఇచ్చి 20వ తారీకున జరగనున్న కార్యక్రమానికి రు 10000/- (పదివేలరూపాయలు)ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ దివ్యాంగులకు వైసీపీ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

## జనసేన సిద్ధాంతాలపట్ల నిబద్ధత ముఖ్యం. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 17.**
జనసేన రాజకీయ సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉన్నవారే పార్టీలో పని చేయాలని, తాత్కాలిక ప్రయోజనాలను ఆశించవద్దని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం మెట్ట ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బహుజన పేట అంబేద్కర్ యూత్ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 60 మంది జనసేన నాయకుడు పైబోయిన వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉందా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా 13 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 17.** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం సీఎం సహాయనిధి నీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ చేతుల మీదగా సుమారు 13 లక్షల రూపాయలు 23 చెక్కులు మండల అధ్యక్షులు ద్వారా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ప్రజల మనిషి, సేవాతత్పరులు బోలిశెట్టి శ్రీనివాస్ పార్టీలకు అతీతంగా చేస్తున్న సేవలు నియోజకవర్గ ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు మూడు కోట్ల 80 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ను నియోజకవర్గ ప్రజలకు అందించి ప్రజలను ఆదుకోవడం తో పాటుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం జనసేన మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, పెంటపాడు మండలం జనసేన పుల్లా బాబి, చాపల రమేష్, పై ఎర్ర వెంకటరామయ్య,వాడపల్లి సుబ్బరాజు, కిలపర్తి వెంకట్రావు, పాలూరి వెంకటేశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## పాఠశాల పరిసరాల్లో మాంస విక్రయాలపై ప్రభుత్వ చర్యలు

ప్రజారోగ్యం, విద్యా వాతావరణ పరిరక్షణకు కీలక అడుగు



**శృంగవరపుకోట, పెన్ పవర్, డిసెంబరు 17 :**
యస్.కోట, విశాఖ రహదారి ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో మాంస విక్రయ దుకాణాలపై తహశీల్దార్ శ్రీనివాసరావు చేపట్టిన చర్యలు ప్రజారోగ్యం, విద్యా వాతావరణ పరిరక్షణ దిశగా ఒక కీలక ముందడుగుగా నిలిచాయి. పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని మాంస విక్రయాలు జరగడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడడమే కాకుండా, పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. జంతువుల మృతకళేబరాలను బహిరంగంగా వేలాడదీయడం, వ్యర్థాలను సక్రమంగా తొలగించకపోవడం వల్ల తీవ్ర దుర్గంధం వ్యాపించి, విద్యార్థులపై మానసికంగా కూడా ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దుకాణాలను పరిశీలించిన తహశీల్దార్, పాఠశాల పరిసరాల్లో మాంస విక్రయాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సంబంధిత దుకాణదారులు తక్షణమే తమ వ్యాపారాలను వేరే ప్రాంతాలకు తరలించుకోవాలని ఆదేశించారు. విద్యా హక్కులు, పర్యావరణ పరిరక్షణ చట్టాలు, జంతు సంక్షేమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ అధికారుల ఈ చర్యలు విద్యాసంస్థల పవిత్రతను కాపాడడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి అక్రమాల పట్ల ఇతర ప్రాంతాల్లో కూడా కఠిన చర్యలకు దారితీయవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్ర వాతావరణం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్న ఈ నిర్ణయం పరిపాలనా బాధ్యతను ప్రతిబింబిస్తుందని అంటున్నారు. తహశీల్దార్ చర్యలపై స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం ద్వారా ప్రభుత్వ చర్యలకు ప్రజా మద్దతు స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల పరిసరాల్లో వ్యాపిస్తున్న అనధికార కార్యకలాపాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.

# ధవలేశ్వరం పీహెచ్‌సీలో నూతన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:**ధవలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ ను భవనాన్ని రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ప్రథమంగా ఈ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించడం విశేషం అన్నారు. ఈ నూతన భవనంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ పరీక్షలు, స్టోర్ రూమ్, హెచ్‌ఎంఐఎస్ రిపోర్టింగ్ రూమ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం సమకూర్చిన రూ.50 లక్షలతో పాటు, శాసనసభ్యుల సిఫార్సు మేరకు ఇంటర్నేషనల్ పేపర్ మిల్ లిమిటెడ్ సంస్థ సిఎస్ఆర్ నిధుల కింద సుమారు రూ.11 లక్షలు వెచ్చించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలల్లో ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పీహెచ్‌సీల్లో వైద్య సేవలతో పాటు మందులు, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలియక ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అధిక ఖర్చులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు ప్రధానంగా నిర్వహించడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సీజేరియన్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంట్ అవసరం ఉందని తెలుపగా, త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందుబాటులో ఉన్న రూ.11 లక్షలతో పాటు మొత్తం రూ.20 లక్షలతో అదనపు బ్లాక్, వేచి ఉండే గది నిర్మాణానికి సిఎస్ఆర్ విధానంలో పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. వైద్య ఖర్చుల తో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలను గుర్తించి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రూరల్ నియోజకవర్గంలో గత 17 నెలల్లో రూ.3 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. వైద్య అధికారులు మాట్లాడుతూ, ఈ నూతన భవనం ప్రారంభంతో ధవలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎక్కువ మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి %-% డాక్టర్ ఆర్.వి.వి. సత్యనారాయణ, డాక్టర్ రోహిత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, తలారి మూర్తి, పుక్కళ్ళ రాజు, ఆళ్ల ఆనందరావు, బీర ప్రకాష్, గుర్రాల వెంకట్రావు ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేమగిరి పంచాయతీ లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

- కమిషనర్ రాహుల్ మీనా ఆదేశం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 18**

వేమగిరి పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, ఆర్ఎంసి కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. బుధవారం వేమగిరి పంచాయతీ పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గోదావరి కాలవ గట్టుల వద్ద , ఖాళీ ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని కుప్పలుగా పారబోయడాన్ని నివారించాలని, గోదావరి నది కలుషితమై పుణ్య స్నానాలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ,మహిళలు కమిషనర్ తో చెప్పారు. పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది ఉండడం లేదని, సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయనతో అన్నారు. వేమగిరి కొండ చుట్టూ మార్గ రహదారుల్లో ఆక్రమణలు పెరిగిపోయాయని, వాటి వల్ల రాత్రులు ఇబ్బంది పడుతున్నామని వాటిని తొలగించాలని పలువురు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వీధుల్లో చెత్త పేరుకుపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సైడ్ కాలువల్లో మురుగు పారే విధంగా ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజలతో చర్చించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామంలో నూతన రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## చినవెల్లమిల్లి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై అధికారుల పరిశీలన



**పెన్ పవర్ ఉంగుటూరు, నవంబర్ 17:**

వెల్లమిల్లి పంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామాలు చినవెల్లమిల్లి, చింతాయగూడెం, లంబాడీ తండాలను కలిపి చినవెల్లమిల్లి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు చేసిన వినతుల నేపథ్యంలో అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు.

డిప్యూటీ ఎంపీడీవో గండి రమేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యదర్శులు దీవీ రవిచంద్రకుమార్, జీవీ గిరిధర్, నీలం ప్రసాద్‌లు గ్రామాల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలు, విజ్ఞాపనలు, సమస్యలపై వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా చినవెల్లమిల్లిలో గ్రామస్థులతో సమావేశమై, ప్రస్తుతం వెల్లమిల్లి పంచాయతీలో కలిసివుండటంతో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రత్యేక పంచాయతీగా విభజిస్తే కలిగే ప్రయోజనాలపై సవివరంగా చర్చించారు.

సేకరించిన సమాచారం, ఆధారాలను ప్రత్యేక ప్రొఫార్మాలో నమోదు చేసి జిల్లా యంత్రాంగానికి నివేదిస్తామని డిప్యూటీ ఎంపీడీవో రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్తయ్య, గ్రామస్థులు అల్లంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ఖచ్చితత్వంతో నిర్వహించాలి

వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులకు శిక్షణ



**పెన్ పవర్ ఉంగుటూరు, నవంబర్ 17:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే - ఖఫీూ 2025) ను పూర్తిస్థాయి ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.

ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ వివరాలు సేకరించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందించడంతో పాటు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు జారీ చేయడమే లక్ష్యమన్నారు. ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్‌లో ట్రయల్ రన్ పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే డిసెంబర్ 15, 2025 నుంచి జనవరి 12, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించి, అన్ని కుటుంబాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని, ఈకేవైసీ ద్వారా ధృవీకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని ఎంపీడీవో స్పష్టం చేశారు. కార్యక్రమంలో సచివాలయాల నిర్వహణ డీవై ఎంపీడీవో ముత్తయ్య పాల్గొన్నారు.

## 13వార్డులో డ్రైన్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:**

ఏళ్ళక్రితం నాటి డ్రైన్స్ కి శాశ్వత పరిష్కారం గా చేస్తున్న పనులు సంతృప్తిగా ఉన్నాయని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. స్థానిక 13వ డివిజన్ లో బుధవారం ఆయన పర్యటించి, జరుగుతున్న డ్రైనేజి పనులు పరిశీలించారు. ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కొబ్బరికాయలు కొట్టారు తప్ప పనులు చేయలేదని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇప్పటికే రూ 60లక్షల పనులు ఈ డివిజన్ లో చేశామన్నారు. పక్కనే ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాలుని రూ 10లక్షలు పెట్టి బాగుచేశామని, ఇక్కడే ఖాళీ స్థలంలో రూ 36 లక్షలతో జి ప్లస్ 2కమ్యూనిటీ హాలుకి టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి కప్పల వెలుగు కుమారి, బొర్రా చిన్ని, అర్బన్ హెల్త్ సెంటర్ చైర్మన్ మూర్తి, మల్లెల శ్రీనివాస్, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ బుడ్డిగ రవి, డివిజన్ కూటమి నాయకులూ, అధికారులు పాల్గొన్నారు.

## 48వార్డులో సామూహిక సీమంతం వేడుకలో ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17**



స్థానిక 48వ డివిజన్ సంజీవనగర్ లో 25మంది గర్భిణీలకు డివిజన్ టిడిపి ఇంచార్జి కానేటి ప్రభుదాస్, కృపామణి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం సామూహిక సీమంతం వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తలపెట్టిన ప్రభుదాస్ దంపతులకు, సహకరించినవారికి అభినందనలు తెలిపారు. భూమిని, మహిళలను గౌరవ ప్రదంగా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. . పాతికమందికి సీమంతం చేయడం అదృష్టమన్నారు. ఆరోగ్య కరంగా ఉండాలని, కిట్ లోని పోషక పదార్థాలన్నీ తప్పనిసరిగా తీసుకోవాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. అంగన్ వాడి వ్యవస్థను బలోపేతం చేసే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ, పుట్టిన బిడ్డలకు ఇబ్బంది లేకుండా ఇచ్చిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కానేటి ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి యూత్ కమిటీ సభ్యులు సాయపడ్డారని అన్నారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకుల కలయికతో ఈ కార్యక్రమం విజయం సాధించిందని హర్షం వ్యక్తంచేసారు. కానేటి కృపామణి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలను సందర్శించి పరిశీలిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, సాయి చౌదరి, మాలే విజయలక్ష్మి, తురకల నిర్మల, సలాది ఆనంద్, అప్సరి, లీలా, దొంగ నాగమణి, మీసాల నాగమణి, కర్ణం లక్ష్మీ లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి...

- కూనవరం అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పి సూర్యనారాయణ
- వైద్య సిబ్బందికి అవగాహన

**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 17.**అగ్ని ప్రమాదాలపై కూనవరం ఫైర్ స్టేషన్ సిబ్బంది మండలంలోని కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాద కేంద్రం అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పి సూర్యనారాయణ మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.అగ్ని ప్రమాదాలు వివిధ రకాలుగా జరిగే సమయంలో ఎలా స్పందించాలి,ఆ మంటలను ఆర్పాలనే విషయం తెలుసుకొని ముందుకు అడిగేయాలన్నారు.ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అలాగే జనరల్ గా జరిగే ప్రమాదాలు గమనించి వాటిని నివారించే విధంగా చూడాలన్నారు.ఆసుపత్రుల్లో ఫైర్ కి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని తెలిపారు.గ్యాస్ ప్రమాదాలు జరిగే సమయంలో కూడా మనం ఆ మంటలు ఆర్పేందుకు ధైర్యం తో ముందుకు వెళ్లి ఆ ప్రమాదాన్ని అరికట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూనవరం ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మాన్ ఎస్ రాంబాబు,సిహెచ్ రమేష్ బాబు,డా తేజ,వైద్య సిబ్బంది తుష్టి జోగారావు,ప్రసాద్, జీవన్,ఎం దుర్గమ్మ,రవితేజ, తులసి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు



## ఆదిత్య యూనివర్సిటీ లో ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవం



**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్, 17:**ఆదిత్య యూనివర్సిటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పై స్క్వేర్ టెక్నాలజీస్ (పి ఐ సెక్యూర్ టెక్నాలజీస్ ) సంస్థతో కుదిరిన అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) ప్రకారం ఏర్పాటు చేసిన క్యూ.ఎన్.ఎక్స్ రియల్ టైం ఆపరేటింగ్ సిస్టం (క్యూ ఎన్ ఎక్స్ ఆర్ టి ఓ ఎస్ ) ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ జె. శ్రీనివాస రాజు పై స్క్వేర్ టెక్నాలజీస్ సి.ఈ.ఓ క్యూ.ఎన్.ఎక్స్ రియల్ టైం ఆపరేటింగ్ సిస్టం ప్రాముఖ్యత, రియల్‌టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్స్ అవసరం, ఆటోమోటివ్ మరియు ఎంబెడెడ్ రంగాల్లో ఉన్న కెరీర్ అవకాశాలు పై విద్యార్థులకు విశదంగా వివరించారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేకంగా ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి ,వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్ , ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజినీరింగ్ %ఐ% సైన్సెస్) డా. ఎ. రమేష్ , ప్రో వైస్ ఛాన్సలర్ (అకడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ , డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డా. వై కె ఎస్ సుబ్బారావు,ఈసీఈ హెచ్ ఓ డి లు డా జి శ్రీదేవి, డా. సి హెచ్ జానకి దేవి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డా. ఆర్.వి.వి. కృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ క్యూ.ఎన్.ఎక్స్ రియల్ టైం ఆపరేటింగ్ సిస్టం ట్రైనింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఇండస్ట్రీ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాక్టికల్ శిక్షణ అందుతుందని నిర్వాహకులు తెలిపారు.

## అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల లక్ష రూపాయలు విరాళం...



**కోరుకొండ, పెన్ పవర్,డిశంబర్ 17:** కోరుకొండ గ్రామంలోని శ్రీ వల్లిదేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు పురస్కరించుకొని, ఈనెల 23వ తేదీన అలయం వద్ద నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయలతో వేలాయుధం చేయించడం జరుగుతుందన్నారు. కోరుకొండతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఆలయాల అభివృద్ధికి లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవలే కోరుకొండలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. షష్టి మహోత్సవలు పురస్కరించుకొని 23వ తేదీన నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు అచ్చారావు, మధు, శ్రీను, గణేష్, నాగు పాల్గొన్నారు..

## ఉత్తమ సేవలకు మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న సాయన సుబ్బారావు



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 17:**సేవలకు గుర్తింపుగా ఢిల్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు అందుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని పెద్దేవం గ్రామానికి చెందిన మానవత తాళ్లపూడి మండల శాఖ పూర్వపు అధ్యక్షులు సాయన సుబ్బారావు. ఈ అవార్డు లో భాగంగా సాయన సుబ్బారావు కు మెమెంటో, సర్టిఫికెట్, మెడల్ బహుమతి పొందారు. ఈ సందర్భంగా సాయన సుబ్బారావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థలో 2025 నుండి 2025 వరకు ఉత్తమ సేవలు అందించి, అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఈ అవార్డ్ దక్కిందని అన్నారు. ఈ అవార్డు పొందినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ద

## జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**కాత్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 17:**కాత్రేనికోన జడ్పీ పాఠశాల లొ బుధవారం మండల స్థాయిలో జరిగినటువంటి స్పెల్ బీ పోటీలలో దొంతుకుర్రు జడ్పీ పాఠశాల విద్యార్థినులు పి వందన, డి శృతి ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వీరిని ఎంఈవోలు వెంకట రమణ, కృష్ణ మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిరియం బీబీ, ఆర్ వెంకటేశ్వరరావు, రెహనా,అరుణ, లక్ష్మణ్ జి, భాస్కర్, రమాబాయి,రామేశ్వరావు, అనంతలక్ష్మి, కమల,నాగభూషణం తదితరులు అభినందించారు...

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com